ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 29.04.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. 21వ శతాబ్దపు అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం దేశంలో విద్యా వ్యవస్థను ఆధునీకరిస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు.

**2.** పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత దేశ ఐక్యత, సంకల్పాన్ని ప్రదర్శించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని - కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పిలుపునిచ్చారు.

**3.** కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నిన్న న్యూఢిల్లీలో దేశ వ్యాప్తంగా ఉన్న 731 కృషి విజ్ఞాన కేంద్రాల ( KVK)తో దృశ్య మాధ్యమం ద్వారా సంభాషణ జరిపారు.

**4.** ఐపీఎల్ టీ20 క్రికెట్ లో భాగంగా ఈరోజు రాత్రి న్యూఢిల్లీలో జరిగే మ్యాచ్ లో- ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు, కోల్‌కతా నైట్ రైడర్స్‌జట్టుతో తలపడుతుంది.

**DAY PM-YUGM-EARLY**

21వ శతాబ్దపు అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం దేశంలో విద్యా వ్యవస్థను ఆధునీకరిస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. దేశంలోని ప్రతి విద్యార్థికి ప్రపంచ స్థాయి విజ్ఞానాన్ని కేంద్రం అందుబాటులోకి తీసుకొస్తోందని అన్నారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఈరోజు ప్రభుత్వం, విద్యా సంస్థలు, పరిశ్రమలు, ఆవిష్కర్తల నాయకులను ఒక

వేదిక పైకి చేర్చే మొట్టమొదటి వ్యూహాత్మక సమావేశం YUGM సదస్సులో ప్రసంగిస్తూ మోదీ... ఒక దేశ భవిష్యత్తు ఆ దేశ యువతపై ఆధారపడి ఉంటుందని అందుకే భారతదేశం ఉజ్వల భవిష్యత్తు కోసం వారిని సిద్ధం చేయడం చాలా అవసరమని అన్నారు. నూతన విద్యా విధానం పరివర్తనకు దారి తీస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు.

**సౌండ్ బైట్ ... ప్రధానమంత్రి**

**NSD**

**LOP LETTER: SPECIAL SESSION**

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత దేశ ఐక్యత, సంకల్పాన్ని ప్రదర్శించేందుకు – కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే పార్లమెంట్ ప్రత్యేక సమావేశానికి పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి రాసిన ఒక లేఖలో ఖర్గే.... ఈనెల 22న అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడికి వ్యతిరేకంగా దేశ ఐక్యతను ప్రదర్శించడానికి వీలైనంత త్వరగా సమావేశం ఏర్పాటు చేయడం అత్యంత ఆవశ్యకమని పేర్కొన్నారు.

**NSD**

**BJP- RAHUL PM LETTER**

పహల్గామ్ ఉగ్రదాడి అంశంపై పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేసినందుకు కాంగ్రెస్ ను - బిజెపి విమర్శించింది. పార్టీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ... ఉగ్రదాడిపై కాంగ్రెస్ సమిష్టి తీర్మానం ఏమిటో ఆ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముందుగా చెప్పాలని అన్నారు. అఖిలపక్ష సమావేశంలో మాట్లాడుతూ ఆయన... కాంగ్రెస్ ప్రభుత్వంతో ఉందని, పాకిస్తాన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని చెబుతుండగా, ఆ దేశంపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య చెబుతున్నారని ఆయన ఆరోపించారు. కొంత మంది కాంగ్రెస్ నాయకులు పాకిస్తాన్ పైనున్న ఆరోపణలను భారతదేశం పైకి మళ్లించేందుకు ప్రయత్నించారని ఆయన ఆరోపించారు.

**సౌండ్ బైట్ ... షెహజాద్ పూనావాలా**

**NSD**

**PAHALGAM - UNITED NATIONS**

పహల్గామ్ ఉగ్రదాడి అంశాన్ని ఐక్యరాజ్య సమితిలో భారత్ ప్రత్యేకంగా ప్రస్తావించింది. పాకిస్తాన్ ఉగ్రవాదులకు శిక్షణ ఇవ్వడం, నిధులు సమకూర్చడాన్ని తీవ్రంగా గర్హించింది. ఐక్యరాజ్య సమితిలో భారత డిప్యూటి శాశ్వత ప్రతినిధి యోజన పటేల్ – పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖాజా ఆసిఫ్ ఇటీవల ఇచ్చిన టెలివిజన్ ఇంటర్వ్యూను ప్రస్తావిస్తూ... తీవ్రవాదాన్ని ఆయన సమర్థించిన తీరును ప్రపంచం మొత్తం గుర్తించిందని, ఉగ్రవాదానికి ఆజ్యం పోస్తూ ఈ ప్రాంతాన్ని అస్థిర పరిచే ఒక మోసపూరిత దేశంగా పాకిస్తాన్ ఉందని ఎత్తిచూపారు.

**NSD**

**LC-FIRE**

జమ్మూకశ్మీర్ లోని నియంత్రణ రేఖ వెంబడి కొన్ని చోట్ల పాకిస్తాన్ సైన్యం నిన్న రాత్రి జరిపిన కాల్పులను – భారత సైన్యం సమర్థవంతంగా తిప్పి కొట్టింది. కుప్వారా, బారాముల్లా, అక్నూర్ సెక్టార్లలో పాకిస్తాన్ సైనిక దళాలు ఎటువంటి కవ్వింపు లేకుండా కాల్పులు జరిపాయని, అందుకు భారత దళాలు వేగంగా, మసర్ధవంతంగా స్పందించాయని రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి.

**NSD**

## BREAK

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

## SHIVRAJ- MEETINGS

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నిన్న న్యూఢిల్లీలో దేశ వ్యాప్తంగా ఉన్న 731 కృషి విజ్ఞాన కేంద్రాల (KVK)తో దృశ్య మాధ్యమం ద్వారా సంభాషణ జరిపారు. వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం ప్రచార రూపంలో పని చేయవలసిన అవసరం ఉందని అన్నారు. వ్యవసాయం ఒక విస్తారమైన రంగం అని , జనాభాలో దాదాపు 45 శాతం మంది వ్యవసాయంతో ప్రత్యక్షంగా సంబంధం కలిగి ఉన్నార ని తెలిపారు. దేశ GDPలో దాదాపు 18 శాతం వ్యవసాయ రంగం నుండి వస్తుంద ని, ఈ విస్తారమైన పాత్రను మరింత బలోపేతం చేయడానికి మనం నిరంతరం ప్రభావవంతమైన ప్రయత్నాలు చేయాల్సి ఉంటుందని శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు.

**NSD**

**CHAR DHAM - AKASHVANI**

చార్ ధామ్ యాత్ర ప్రారంభోత్సవాన్ని ఆకాశవాణి ప్రత్యక్ష ప్రసారం చేస్తోంది. గంగోత్రి ధామ్ ప్రారంభోత్సవ ప్రత్యక్ష ప్రసారం రేపు ఉదయం 10 నుండి 11 గంటల వరకు, యమునోత్రి ధామ్ ప్రత్యక్ష ప్రసారం రేపు ఉదయం 11 గంటల 30 నిమిషాల నుండి 12 గంటల 30 నిమిషాల వరకు ప్రసారం అవుతుంది. కేధార్ నాధ్ ధామ్ ప్రత్యక్ష ప్రసారం మే 2వ తేది ఉదయం 6 గంటలకు, బద్రీనాధ్ ధామ్ యాత్ర ప్రారంభోత్సవం ప్రత్యక్ష ప్రసారం మే 4వ తేది ఉదయం ఆరున్నర గంటల నుండి ఏడున్నర గంటల వరకు ఆకాశవాణి ఇంద్రప్రస్థ, ఎఫ్ఎం గోల్డ్, ఆరాధన ఛానెళ్లతో పాటు న్యూస్ ఆన్ ఎయిర్ యాప్ లో కూడా ప్రత్యక్ష ప్రసారం చేస్తారు.

**NSD**

## CHAR DHAM YATRA

రేపటి నుంచి ప్రారంభంకానున్న చార్ ధామ్ యాత్ర ఏర్పాట్లను సమీక్షించడానికి ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జిల్లా న్యాయాధికారులతో సమావేశం నిర్వహించారు. మే 2వ తేదీ నుండి భక్తులు కేదార్‌నాథ్ ధామ్‌లో బాబా కేదార్ దర్శనం చేసుకోవచ్చని ధామి సామాజిక మాధ్యమంలో తెలిపారు.

**NSD**

## NIRMALA-UPI

రాబోయే రెండు మూడు సంవత్సరాలలో రోజుకు ఒక బిలియన్ UPI లావాదేవీల లక్ష్యాన్ని సాధించాల్సిన అవసరం ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ ( UPI) పర్యావరణ వ్యవస్థ పురోగతిని ఆర్థిక మంత్రి నిన్న న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో సమీక్షించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ, రిజర్వ్ బ్యాంక్, భారత నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

**NSD**

## IMD-WEATHER

నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, అస్సాం, ఒడిశా, మేఘాలయలలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

**NSD**

## IPL

ఐపీఎల్ టీ20 క్రికెట్ మ్యాచ్లో భాగంగా ఈరోజు ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుతో తలపడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి ఏడున్నర గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

**ఎండ్**

ఆకాశవాణి జాతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం ఒంటి గంటా 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

**RAJADURAI DP-I 29.04.2025**

**DAY. PM-YUGM-EARLY**

Prime Minister Narendra Modi has said that government is modernising the country's education system to meet the needs of the 21st

century. He added that Centre is bringing world-class knowledge within every student's reach in the country. Mr. Modi stated this while addressing the YUGM Conclave, a first-of-its-kind strategic conclave convening leaders from government, academia, industry, and innovators at Bharat Mandapam in New Delhi today. He highlighted that a country's future is dependent on its youth, which is why it is crucial to prepare them for India's bright future. The Prime Minister noted that the New Education Policy is driving transformation in the country.

**<><>ANUPAM/PHONE/DIWAKER/1159**

**RAJADURAI DP-I 29.04.2025**

**LOP LETTER: SPECIAL SESSION**

Congress President and Leader of the Opposition in Rajya Sabha, Mallikarjun Kharge, has called for a special session of Parliament to demonstrate the nation's collective resolve following the brutal terror attack in Pahalgam. In a letter to Prime Minister Narendra Modi, Mr. Kharge said that at a time when unity and solidarity are essential, it is important to convene the session at the earliest to show a united front against the attack on innocent citizens on 22nd April 2025.

**NET/0947**

**RAJADURAI DP-I 29.04.2025**

**BJP- RAHUL PM LETTER**

The BJP today took a dig at the Congress for demanding a special session of Parliament on Pahalgam terror attack. Party Spokesperson Shehzad Poonawalla told media in New Delhi that Congress Chief Mallikarjun Kharge should first tell what is the collective resolution of the Congress on the terror attack. He said during all party meeting, the Congress says that they are with the government and strict action must be taken while Karnataka Chief Minister Siddaramaiah notes that there should be no action against Pakistan. He further alleged that some Congress leaders have even attempted to shift the blame from Pakistan to India.

**BYTE- Shehzad Poonawalla**
**https://x.com/ANI/status/1917086513151533096**

Another BJP spokesperson Pradeep Bhandari accused the Congress of taking its orders from Pakistan. He asserted that India will give a befitting

reply to the masters of terrorism in Pakistan, under the leadership of Prime Minister Narendra Modi.

**<><>DIWAKER/1119**
**PAHALGAM - UN**

India has strongly raised the Pahalgam terror attack at the United Nations and also flagged a Pakistani minister's "confession" to training and funding terrorists. Pointing to a recent Television interview of Pakistan Defence Minister Khwaja Asif, India's Deputy Permanent Representative at the UN, Yojna Patel said that the whole world has heard Pakistan's Defence Minister's confession of Pakistan's history of supporting, training and funding terrorist organisations. She said that the open confession surprises no one and exposes Pakistan as a rogue state fuelling global terrorism and destabilising the region.

**LOC - FIRE**

The Indian Army effectively responded to firing by Pakistan military at some places along Line of Control in Jammu and Kashmir last night. Defence sources said, Pakistan Army posts fired unprovoked across the Line of Control in areas opposite Kupwara and Baramulla districts, as well as the Akhnoor sector. The Indian troops responded swiftly and effectively. There were no reports of any casualties.

**SHIVRAJ SINGH CHOUHAN**

Union Minister of Agriculture, Farmers Welfare and Rural Development Shivraj Singh Chouhan held a virtual dialogue with all the 731 Krishi Vigyan Kendras (KVKs) across the country from New Delhi yesterday. In his address, Mr. Chauhan emphasized the need for a campaign-driven approach to strengthen the agriculture sector, which supports 45 percent of the population and contributes 18 percent to the country's GDP.

**SHUKLA DP-I 29.04.2025**
**CHAR DHAM - AKASHVANI**

Akashvani will broadcast live the opening of Char Dham yatra 2025. The live broadcast of opening of Gangotri Dham would be available tomorrow from 10 am to 11 am, while live broadcasting of Yamountri Dham will be available from 11:30 to 12:30. The live broadcast of the opening of

Kedarnath Dham will be available at 6 am on 2nd of May, while the live broadcast of opening of Badrinath Dham will be on 4th of next month from 6:30 to 7:30 AM. The live broadcast would be available on Akashwani's Indraprastha, FM Gold and Aradhana channel as well as on newsonair app. A report related to the Yatra will also be broadcast every day from 7:30 PM to 7:45 PM from tomorrow till 4th of next month.

AKSHIT/0832

**SHUKLA MP-I 29.04.2025**

**CHAR DHAM YATRA**

Uttrakhand Chief Minister Pushkar Singh Dhami held a meeting with district magistrates from across the state to review the arrangements for the Char Dham Yatra 2025, which is scheduled to begin tomorrow. In a social media post, Mr Dhami said, devotees will be able to have darshan of Baba Kedar at Kedarnath Dham from the 2nd of May. The registration for Char Dham Yatra 2025 also began yesterday. Special counters are being set up for specially-abled individuals, senior citizens, and foreign nationals. Moreover, 20 free registration counters have been established. Uttarakhand government has made elaborate arrangements to manage the influx of devotees for the annual pilgrimage, which draws thousands to the sacred sites of Yamunotri, Gangotri, Kedarnath, and Badrinath. Chief Minister has issued instructions to tighten security in view of the Char Dham Yatra and even otherwise in the state.

**ANI/DD NEWS/0548**

**SHUKLA MP-II 29.04.2025**

**IPL**

In IPL T20 Cricket, Today, Delhi Capitals will face Kolkata Knight Riders in New Delhi at 7.30 PM.

**CB/CB/CRICBUZZ/0413**